కార్యశాల ముగింపు సమావేశ దృశ్యాలు

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సాహితీ స్రవంతి – కళాశాల ద్వితీయభాషా విభాగాలు సంయుక్తంగా నిర్వహించిన వర్తమాన సాహితీ తరంగాలు – 2 కార్యక్రమానికి సంబంధించిన కరపత్రం



వర్తమాన సాహితీ తరంగాలు - 2

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా

6 మంది మహిళా సాహిత్యకారుల గ్రంథాలపై సమీక్షా సదస్సు

వేదిక : కె.ఎస్.ఎన్. ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల, అనంతపురం

తేది : 17-3-2018, శనివారం, ఉదయం 10-00 గం॥లకు

కార్యక్రమము

ఆహ్వానం	:	దాదిమగట్ల హిదయతుల్లా, సాహితీ స్రవంతి జిల్లా ప్రధాన కార్యదర్శి, అనంతపురం
అధ్యక్షత	:	పి. కళ్యాణి, ప్రిన్సిపాల్, కె.ఎస్.ఎన్. ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల, అనంతపురం
ముఖ్యఅతిథి	:	డా॥ యం.కె. దేవకి, విశ్రాంత తెలుగు ఆచార్యులు, ఎస్.కె.యు. అనంతపురం
సభ నిర్వహణ	:	జి. హేమమాలిని, తెలుగు ఉపన్యాసకులు
		కుమారి కె. క్రిష్ణవేణి, హిందీ ఉపన్యాసకులు
		డా॥ కె. కాశీవిశ్వేశ్వర శర్మ, సంస్కృత ఉపన్యాసకులు,
సమన్వయకర్త	:	కటుకం క్రిష్ణవేణి, సాహితీ స్రవంతి జిల్లా అధ్యక్షులు, అనంతపురం

సమీక్షకులు	:	1. రాచవేటి శశికళ	-	స్వేచ్ఛా గానం (రచన : చేతూరి రమాదేవి)
		2. అరుణ కాశి	-	గాజుకళ్లు (రచన : నిర్మలా రాణి)
		3. జి. హేమమాలిని	-	కుంటలుబడిలో (రచన : డా॥ దేవకి)
		4. తీసరగండతరళ జ్యోత్స్న	-	అమ్మనాన్నసుశీల (రచన : జయలక్ష్మిరాజు)
		5. డా॥ ప్రగతి	-	మా తుర్పు సలాం (రచన : శశికళ)
		6. గన్నేర్ల ఉమాదేవి	-	శేషప్రశ్న (రచన : షహనాజ్ బేగం)

సాహిత్యాభిమానులందరూ పై కార్యక్రమమునకు విచ్చేసి సభను జయప్రదం చేయాలని కోరుతున్నాము.

సంయుక్త నిర్వహణ

సాహితీ స్రవంతి
జిల్లా కమిటీ, అనంతపురం

కె.ఎస్.ఎన్. ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల,
తెలుగు, సంస్కృత, హిందీ భాషా విభాగములు
అనంతపురం.

అంతర్జాతీయ మహిళా దినోత్సవ సభ – కార్యక్రమ నివేదిక

కార్యక్రమం పేరు – వర్తమాన సాహితీ తరంగాలు – 2 మహిళా రచయిత్రుల కథలు,నవలలపై సమీక్ష

నిర్వహించిన సందర్భం – అంతర్జాతీయ మహిళా దినోత్సవం

నిర్వహించిన తేది – 24-03-2018

కార్యక్రమ నిర్వాహకులు – ద్వితీయ భాషల విభాగములు, సాహితీ స్రవంతి అనంతపురం జిల్లా శాఖ

పాలొన్న వారు – కళాశాల విద్యార్థినులు, ఉపన్యాసక, ఉపన్యాసకేతర సభ్యులు, సాహితీ స్రవంతి సభ్యులు

సభాధ్యక్షత – కళాశాల ఉపప్రధానోపన్యాసకురాలు కుమారి వై. విజయబృంద

ప్రధాన వక్త – డా॥ యం.కె. దేవకి, విశ్రాంత ఆచార్యులు, శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం, అనంతపురం,

పుస్తక సమీక్షకులు – శ్రీమతి, ఆర్.శశికళ, అరుణకాకి,యం.టి. జ్యోత్స్న,కటకం కృష్ణ వేణి, బి. హేమమాలిని.

ప్రత్యేక ఆహ్వానితులు – శ్రీమతి. జయలక్ష్మీరాజు, శ్రీమతి. జి.నిర్మలారాణి, శ్రీమతి షహనాజ్ బేగం

కార్యక్రమ నిర్వహణోద్దేశ్యం – మహిళా పతయిత్రుల రచనలను విద్యార్థినులకు పరిచయం చేయడం.

ప్రపంచవ్యాప్తంగా మార్చి 8వ తేదీన నిర్వహించుకునే మహిళా దినోత్సవం రోజు కె.యస్.యన్ ప్రభుత్వ మహిళా కళాశాలలో ద్వితీయ భాషా విభాగములు మరియు మరియు సాహితీ ప్రవంతి అనంతపురం జిల్లాశాఖ సంయుక్తంగా వర్తమాన సాహితీ తరంగాలు - 2 అనే పేరుతో అనంతపురం జిల్లాకు చెందిన మహిళా రచయిత్రులైన డా॥ యం.కె. దేవకి, ఆర్ శశికళ, చేలూరి రమాదేవి, జయలక్ష్మీరాజు, షహనాజ్ బేగంగార్ల రచనలపై వర్తమాన రచయిత్రులు, సమీక్షకులచేత పుస్తక సమీక్షను నిర్వహించారు ఇందులో భాగంగా నిర్వహించిన సమావేశానికి కళాశాల వైసిప్రిన్సిపల్ కుమారి వై. విజయబృంద అధ్యక్షత వహించారు.శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయ విశ్రాంత ఆచార్యులు డా॥ యం.కెదేవకి ప్రధానవక్తగా విచ్చేశారు. సాహితీప్రవంతి కార్యదర్శి హిదయతుల్లా వేదికపైకి ఆహ్వానించారు. దేవకిగారు మహిళా సమస్యలను గురించి, జరిగిన, జరుగుతున్న అనేక ఉద్యమాలను గురించి చక్కటి విశ్లేషణాత్మకమైన ఉపన్యాసం చేశారు. అనంతరం పుసమతక సమీక్ష ప్రారంభమైంది. ఇందులో ఆర్. శశికళగారు చేలూరి ఉమాదేవి

గారి స్వేచ్ఛాగానం అనే నవలను సమీక్ష చేశారు. అరుణకాకి గారు జి.నిర్మలారాణి రచించిన గాజుకళ్లు అనే కథల సంపుటిని సమీక్షించారు. అలాగే బి. హేమమాలిని గారు ఆచార్య యం.కె. దేవకి రచించిన మంటల ఒడిలో అనే కథల సంపుటిని సమీక్షించారు. యం.టి. జ్యోత్స్నగారుజయలక్ష్మీరాజు గారి అమ్మ-నాన్న-సుశీల అనే పుస్తకాన్ని సమీక్షించారు. తరువాత రచయిత్రులు షహనాజ్ బేగంగారు, నిర్మలారాణి గారు, జయలక్ష్మీరాజుగారు, దేవకిగారు, తమ రచనానుభవాలను విద్యార్థినులతో పంచుకున్నారు. డా॥ కె.కె.విశర్మగారు వందనసమర్పణ చేశారు. జాతీయగీతాలాపనతో కార్యక్రమం ముగిసింది. ఈకార్యక్రమం లో ద్వితీయ భాషల విభాగాధిపతులు శ్రీమతి. బి.హేమమాలిని,కుమారి. జె. కృష్ణవేణి, డా॥కె.కె.వి. శర్మ, ఇంకా ఇతర ఉపన్యాసకులు, సాహితీ ప్రవంతి సభ్యులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

కళాశాల ప్రధానోపన్యాసకుల సంతకం

ద్వితీయ భాషా విభాగములు

విద్యార్థినులతో పుష్పగుచ్ఛాలు స్వీకరిస్తున్న వక్తలు డా॥ యం.కె. దేవకి, కె. కృష్ణవేణి, ఆర్ శశికళ,కుమారి వై. విజయబృంద, బి. హేమమాలిని, అరుణ కాకి

విద్యార్థినితో పుష్పగుచ్ఛం స్వీకరిస్తున్న యం.టి జ్యోత్స్న, వేదికపైకి ఆహ్వానిస్తున్న హిదయతుల్లాల

సమావేశానికి హాజరైన విద్యార్థినులు – సాహితీ స్రవంతి సభ్యులు – కళాశాలద్వితీయ భాషా విభాగాధిపతులు